విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, నవంబరు 2025

వారపు సంత వేలం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌లో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంతలో సుంకం వసూళ్లకు అధికారులు గ్రామ సచివాలయంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదాస్ ఆధ్వర్యంలో బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 5000 డిపాజిట్ చెల్లించి నలుగురు పాల్గొన్నారు. వారపు సంతలో సుంకం వసూలకు రూ.1,02,000లకు బొమ్మనహాల్‌కు చెందిన పి.ప్రశాంత్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్టారావు, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఖో ఖో క్రీడాకారులకు కళాశాల అధ్యాపకులు స్పాన్సర్ చేసిన క్రీడా దుస్తులు, యాంకిల్ కిట్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈనెల ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు గుంతకల్లు పట్టణంలోని ఎస్ ఎస్ జి ఎస్ కళాశాలలో జరుగనున్న ఎస్.కె యూనివర్సిటీ గ్రూప్ సి ఖో ఖో పోటీల్లో కళాశాల తరపున ఈ క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరికి కళాశాలకు చెందిన వైస్ ప్రిన్సిపల్ టిఎన్ మస్తానప్ప, అధ్యాపకులు డాక్టర్ బి.వెంకట్ రాముడు, డాక్టర్ కృష్ణవేణి క్రీడా దుస్తులు స్పాన్సర్ చేయగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.ఆదినారాయణ వాటిని క్రీడాకారులకు అందజేస్తూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి ప్రశాంత్, అధ్యాపకులు ఎం.సిరాజ్ అలీఖాన్, ఎం .సుధాకర్, ఆంజనేయులు, ఎస్.వెంకటేశులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తిమ్మ రాజమ్మ అత్త , వైసీపీ నాయకుడు పోస్ట్ రామకృష్ణ తల్లి ఓబుళమ్మ (68) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి (అనంతపురం అర్బన్, గుంతకల్ పరిశీలకులు) బోయ తిప్పేస్వామి పోస్ట్ రామకృష్ణ తల్లి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండండి, పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, సోమనాథ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ దొడ్లో తిప్పేస్వామి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప,నాయకులు వీరాంజనేయులు మహాబలి, వీరభద్ర, టైలర్ వన్నూరుస్వామి, అదిశేషు,రంగనాథ్ శెట్టి తదితరులు ఉన్నారు.

ఉన్నత పాఠశాలకు రూ.10వేలు వితరణ

విశాలాంధ్ర-కుందుర్పి: మండల పరిధిలోని ఆపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10 రూపాయలు అదే గ్రామ వాస్తవ్యులు యోగానంద అందజేశారు. బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో పాఠశాలలో దేశ నాయకుల చిత్రపటాల కోసం ఈ నగదును సద్వినియోగపరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మప్పకు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల కోసం, పాఠశాల అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటుందని, అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ ఓబులేసు, స్కూల్ కమిటీ చైర్మన్ మారుతి పద్మక్క, వైస్ చైర్మన్ హనుమంత రాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఎన్‌సీసీ

విశాలాంధ్ర-గుంతకల్లు: విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఎన్‌సీసీ ఎంతగానో తోడ్పడుతుందని వక్తలు అన్నారు. శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థునులకు ఎన్‌సీసీలో ప్రవేశం కోసం ఎంపిక ప్రక్రియను ఆరవ ఆంధ్ర బెటాలియన్ ,అనంతపురం, ఎన్‌సీసీ గ్రూప్ ప్రధాన కేంద్రం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రోడ్రీగ్స్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ గర్ల్స్ క్యాడేట్స్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవితం కోరుకునే యువత ఎన్ సీ సీ లో తప్పక చేరాలన్నారు.40 మందిని తుది జాబితా ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు.అనంతపురం 6వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ గ్రూప్ ప్రధాన కేంద్రం కమాండింగ్ ఆఫీసర్ రో డ్రిగ్స్, హవల్దార్ వై.నాగేందర్ రెడ్డి, గర్ల్స్ క్యాడెట్ ఇన్స్టక్టర్ అరుణకుమారి ఎంపిక కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఎంపిక చేశారు. బాయ్స్ ఎన్‌సీసీ అసోసియేట్ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ జి.ప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ శివారులో పేకాట రాయుళ్లను బొమ్మనహాళ్ ఎస్ఐ నబిరసూల్ బుధవారం అరెస్టు చేశారు. ఎస్ఐ తెలిపిన వివరాలు మేరకు ఉద్దేహాళ్ గ్రామా శివారులోని కంప చెట్ల కింద పేకాట ఆడుతున్నాట్లు సమాచారం రావడంతో ఎస్సై నబి రసూల్, ట్రైన్ ఎస్సై నవీన్ కుమార్,సిబ్బందితో దాడులు నిర్వహించగా 06మందిని అదుపులోకి తీసుకోని వారి నుండి రూ.6130నగదు, 52 పేక ముక్కలు , స్వాదినం చేసుకున్నాట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి రాయదుర్గం కోర్టుకు హాజరు పరుస్తున్నాట్లు ఎస్ఐ చెప్పారు.

సెక్యూరిటీలకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: అనంతపురం సర్వజన ఆసుపత్రి నందు గత కొన్ని సంవత్సరాలు నుంచి మెడికల్ సెక్యూరిటీ గార్డ్స్ కు జీఓ నెం 138 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఎఐటియూసి ఆధ్వర్యంలో సర్వజన ఆస్పత్రి పరిపాలన అధికారి ముందు బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... అనంతపురం సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్టర్ వేతనాలు తక్కువ ఇస్తూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పలుమార్లు ఈ విషయంపై సూపరింటెండెంట్‌కి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. సెక్యూరిటీకి కొత్త కాంట్రాక్టర్లు వచ్చిన తరువాత కొత్త నిబంధనలు పెడుతూ కొత్త సమస్యలు సృష్టిస్తున్నరన్నారు. జీఓ నెం 138 ప్రకారం ఈపిఎఫ్ 4వేలు, ఈఎస్ఐ 5వేలు కలుపుకొని 18వేల 6వందల వేతనం ఇవ్వాలని టెండర్ గైడెన్స్ లో ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్ 15వేల 9వందలు వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన వేతనం ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. జీవో ప్రకారం సెక్యూరిటీ గార్డకు వేతనాలు చెల్లించకపోతే రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, ఏపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ,వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు శోభా, వన్నూర్, రేష్మ, శివా, అంజలీ, తేజశ్విని, గీతా, అసీనా, సుగుణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ సభ విజయవంతంకు సన్నాహాలు

గ్రామాల్లో విస్తృత ప్రచారం
ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న నేపథ్యంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 8న స్థానికంగా బహిరంగ సభ ఏర్పాటు చేశారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణయించిన నేపథ్యంలో కళ్యాణదుర్గంలో విగ్రహావిష్కరణ చేపడుతున్నారు. ముఖ్య అతిథిగా లోకేష్ రానున్నారు.. ఆయన సభ సక్సెస్ చేయడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి రాష్ట్ర మంత్రి సబితా, పయ్యావుల కేశవ్, సత్యకుమార్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులును ఆహ్వానించి వేల సంఖ్యలో అభిమానులు కార్యకర్తలను తరలించాలని నిర్ణయించారు. ఈ మేరకు మండల స్థాయిలో సభలు సమావేశాలు నిర్వహించి జన సమీకరణకు శ్రీకారం చుట్టాలు. ఎమ్మెల్యే అల్లుడు ధర్మ తేజ అవినాష్, టీడీపీ సీనియర్ నాయకులు, మండల కన్వీనర్లు సమావేశాలు ఏర్పాటు చేసి జన సమీకరణకు ప్రణాళిక రచించారు. భక్త కనకదాస సర్కిల్ చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేసి రోడ్డు విస్తీర్ణపరిచి బహిరంగ సభ కూడా అక్కడే నిర్వహించాలని కలెక్టర్, ఎస్పీల ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం డిఎస్పి రవిబాబు, ఆర్డీవో వసంత్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, గోళ్ళ వెంకటేశులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లను దగ్గరుండి ఎమ్మెల్యే సురేంద్రబాబు పర్యవేక్షించారు. పట్టణంలో వాల్మీకి సర్కిల్, గాంధీ చౌక్, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీసులతో చర్చించారు.

తప్పిన పెను ప్రమాదం

- అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు
- అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం
- సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం పుట్లూరులో స్కూలు విద్యార్థులతో వెళుతున్న ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పిందని, దీనికంతటికీ కారణం అధికారుల అలసత్వమే కారణమని సీపీఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సాయంకాలం స్కూలు పూర్తవగానే పుట్లూరు మోడల్, జడ్పీ స్కూళ్లకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని ఆర్టీసీ బస్సు మడ్డిపల్లికి బయల్దేరిందని, అధిక లోడ్ వల్ల చింతకుంట వద్దకు బస్సు రాగానే స్టీరింగ్ ట్రబుల్ కావడంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లిందని, స్కూలు విడిచిన వెంటనే విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అందులో ఒకే బస్సు ఆ సమయంలో ఉన్నందున అధిక లోడుతో వెలుతు ప్రమాదం జరిగిందని, ఆర్టీసీ బస్సులను సమయానకూలంగా విద్యార్థులకు నడపమని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రమాదం జరిగేంతవరకు మేల్కోనరని మండిపడ్డారు. విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 9 గ్రామాలకు ఈ ఒక్క బస్సే దిక్కని, అధిక లోడుతో వెళ్తుందని ఆయా గ్రామా ప్రజలు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్కూలు వేళలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

పప్పుశనగ పంటలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-తాడిపత్రి (పుట్లూరు): మండలంలోని శనగల గూడూరు, తక్కల్లపల్లి గ్రామాలలో వ్యవసాయ మండల అధికారిని కాత్యాయిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కాత్యాయిని మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశనగ పంటలో తేమశాతం ఎక్కువగా ఉన్నది. కావున కొంచెం తేమ ఆరిన తర్వాత విత్తన శుద్ధి చెయ్యని రైతులు సాఫ్ని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి భూమి తడిచేలాగా పిచికారీ చేయాలన్నారు. పప్పుశనగలో వచ్చు శనగపచ్చ పురుగు నివారణకు తప్పనిసరిగా ఎమామెక్టిన్ బెంజోయేట్ 100గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మిలి ఏదో ఒకటి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చిన్న నాగిరెడ్డి, ఎంపీఈవో రాజ్యలక్ష్మి, సావిత్రి, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రత కోసమే కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - విడపనకల్లు : వైసీపీ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. దానితోపాటు ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి కళాశాలలో వైద్య బోధన కూడా ప్రారంభించడం జరిగింది. దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఆర్థిక స్వలాభం కోసం ప్రైవేటుపరం చేసి బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రను ప్రతి ఒక్క పౌరుడు ఖండించి,దీనికి నిరసనగా కోటి సంతకాల సేకరణ చేసి ప్రభుత్వంలో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు రాకెట్ల అశోక్ కుమార్,ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని బుజ్జయ్య కన్వెన్షన్ హాల్లో బుధవారం విద్యుత్ ప్రమాదాల నివారణ, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి డివిజన్ ఈఈ పద్మనాభ పిళ్ళై హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలను నివారిం చడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రత్యేకంగా సబ్ స్టేషన్ ఆపరేటర్స్ కు ఫీల్డ్ లో వున్న సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎస్ సీఐ విశ్వనాథ్, కమర్షియల్ ఏడిఈ ఎ. రామకృష్ణ, ఆపరేషన్ ఏడిఈ ప్రభాకర్ రావు సిసిఓ ఏడిఈ వసంతయ్య, సెక్షన్ ఏఈలు వీరాంజనేయరెడ్డి, నరసింహులు, రాజారావు, పద్మనాభరెడ్డి, విజేయుడు, లైన్ ఇన్స్పెక్టర్స్, జేఎల్ఎం జిఆర్ 2, సబ్ స్టేషన్ ఆపరేటర్స్, పోల్ టు పోల్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో జంగిల్ క్లియరెన్స్ పనులు

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ఏపీఐఐసీ ఇండస్ట్రీస్ పార్ట్నర్షిప్ కార్యక్రమం మరియు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏపీఐఐసీ ఆధ్వర్యంలో స్థాపించబడిన అనంతపురం పారిశ్రామికవాడ ప్రాంతంలో బుధవారం సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది కలసి పారిశ్రామిక వాడలో ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించి పరిశుభ్రంగా మైదానాన్ని తీర్చిదిద్దారు. త్వరలోనే పారిశ్రామిక వాడలో ఆహ్లాదకరమైనవాతావరణంలో నెలకొల్పేందుకు మొక్కలు నాటడం ,సుందరీకరణపనులు తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ, ఎస్.వి.ఎస్.ఎస్.నాగకుమార్, ఏపీఐఐసీమేనేజర్ మల్లికార్జున,జూనియర్ మేనేజర్ శివ మోహన్ కృష్ణ, ఎం.వి. సాయి సాగర్, సీనియర్ ఐటి అసోసియేట్,ఎస్.విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

బస్సు జాత ముగింపు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు జాత ముగింపు సభ ఈనెల 12వ తేదీన అనంతపురంలో జరుగుతోందని ఈ సభను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గపర్తి చందు తెలిపారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ముగింపు సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని గత నెల అక్టోబర్ 22న ఇచ్చాపురంలో ప్రారంభమై జాత నవంబర్ 12వ తేదీ అనంతపురంలో ముగుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు కరుణాకర్, నియోజకవర్గ నాయకులు సిద్దిక్, మన్సూర్ వలి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భయం.. భయం

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల దగ్గర్లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వెనుక భాగాన ఉన్న ప్రహరీ గోడ పడిపోయి కొన్ని సంవత్సరాలు కావస్తున్న పట్టించుకునే నాధుడే లే ధని ప్రమాదం జరిగేంత వరకు పట్టించుకోరా అని ప్రజలు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పాఠశాలలో విషపురుగులు, జంతువులు చేరి పిల్లలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ దారి నుండి పిల్లలు స్కూల్ వదిలినప్పుడు ప్రధాన రహదారిపై ఒకేసారి పరుగు తీయడంతో ప్రమాదానికి లోనయ్యే అవకాశం ఉందని గేటు సైతం పడిపోవడంతో మరి ప్రమాదం అధిక స్థాయిలో జరిగే అవకాశం ఉందని ఆ విధంగా వ్యక్తపరుస్తున్నారు ప్రజలు. ఇదే విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప అధికారులు, పాలకులు పట్టించుకోరా అని ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు పాలకులు ప్రహరీ గోడ ,పాఠశాల ముందర గేటు చేయించాలనిత్వరగా నిర్మించాలని కోరుతున్నారు.

7, 8 తేదీల్లో నారా లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : రాష్ట్ర ఐటీ, హైఎడ్యుకేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ నవంబర్ 7, 8 తేదీల్లో అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నట్లు ప్రభుత్వం బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈనెల 7న ఉదయం ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి అమరావతిలో అధికార కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం విజయవాడ నుండి విమానమార్గంలో పుట్టపర్తికి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కళ్యాణదుర్గం టీడీపీ కార్యాలయానికి సాయంత్రం 4.30 గంటలకు చేరుకుంటారు. సాయంత్రం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి కళ్యాణదుర్గంలోనే బస చేస్తారు.8న భక్త కనకదాస జయంతి కార్యక్రమంలో పాల్గొంటారని, మంత్రికి జడ్ కేటగిరీ భద్రత కల్పించాలని అధికారుల నిర్ణయించారు.

కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల సాయం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి టిడిపి ఇన్సూరెన్స్ పథకం కింద రూ.5 లక్షల రూపాయలు అందించారు. బుధవారం కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు చేతుల మీదుగా కార్యకర్త కుటుంబానికి సహాయం పంపిణీ చేశారు. కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ధనుంజయ సుమారు తొమ్మిది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. భర్తను కోల్పోయి తీవ్ర ఆవేదనలో మగ్గుతున్న కుటుంబానికి కొంత ఊరటగా పార్టీ ఇన్సూరెన్స్ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం లభించింది. తమకు ఆర్థిక సాయం వేగంగా అందేలా కృషి చేసినందుకు ధనుంజయ భార్య అనిత, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి పాల్గొన్నారు.

ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : వైసీపీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రైవేటీకరణను అడ్డుకుంటాం అని వైసీపీ నాయ కులు అన్నారు. ఉరవకొండ మండలం నింబగల్లు, రేణిమకలపల్లి గ్రామాల్లో బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందుకుండా పోతుందని ఈ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ మండల పార్టీ పరిశీలకులు డి.సురేష్ రూరల్ మండల అధ్యక్షులు ఎర్రిస్వామి రెడ్డి, మాజీ ఎంపీపీ ఏసీ. ఎర్రి స్వామిలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన మిట్స్ చైర్మన్ విజయభాస్కర్ చౌదరి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : మినిట్స్ డీమ్డ్‌టుబి యూనివర్సిటీ ఫౌండేషన్, ఛాన్సర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి బుధవారం అమరావతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. అనంతరం మంత్రితో చైర్మన్ మాట్లాడుతూ.. ఉన్నత విద్య ప్రమాణాలకు నిలయంగా యూనివర్సిటీ పరిపాలన, బోధన, సాంకేతిక విజ్ఞానం, అధ్యాపకులో బోధన, మౌలిక సౌకర్యాలు, సమాజ అభ్యున్నతకు తోడ్పాటునందించే సేవా కార్యక్రమాలను వివరించారు. పారిశ్రామిక శిక్షణ,ఉపాధి కల్పన,వినూత్న ఆవిష్కరణలను అందిస్తున్నామన్నారు. మంత్రి అనుబంధ కళాశాల నుంచి యూనివర్సిటీ స్థాయికు ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని చైర్మన్ అభినందించారు.

హిందూ ముస్లింల ఐక్యతకు దర్గాహెన్నూరు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దర్గాల్లో ఒక్కటైన దర్గాహెన్నూరు స్వామి ఉరుసు హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. పెనుకొండ బాబయ్య దర్గా తర్వాత దర్గాహెన్నూరు, స్వామి ఉరుసు ఎంతో ప్రసిద్ధి చెందింది. మండలంలోని దర్గాహెన్నూరు గ్రామంలో వెలసిన వన్నూరు స్వామి దర్గాలో ఈనెల 7 నుంచి 11వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. 7నగంధం, 8న ఒకటో దీపారాధన,9న రెండో దీపారాధన, 10న ఉరుసే షరీఫ్ (దేవుడి సవారీ), 11న జియారత్ ఉంటుందని కమిటీ సభ్యులు తెఇపారు. ఇక్కడ వెలసిన వన్నూరుస్వామి (సయ్యద్ (సయ్యద్ సర్మాసాహుసేనీ చిష్తిని రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల హిందూ ముస్లింలు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. **ప్రత్యేక బస్సులు నడపాలి :** ఉరుసుకు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులుకు బళ్లారి,ఉరవకొండ,కణేకల్లు,రాయదుర్గం అనంతపురం నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని భక్తులు కోరుతున్నారు.

కళ్యాణ మండపం నిర్మించాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: కళ్యాణ మండపం నిర్మించాలని కుర్ని దైవాచారం చేనేత కార్మికులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి బుధవారం వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కులస్తులకు ఎలాంటి ప్రభుత్వ వసతులు లేవని మీరైనా కళ్యాణ మండపానికి స్థలం, కళ్యాణ మండపం నిర్మించాలని వారు కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కులాలకు కళ్యాణ మండపాలు వసతులు ఉన్నాయని మా చేనేత కార్మికుల అభివృద్ధి పథంలో నడపాలని మీపై నమ్మకం ఉందని వారు ఎమ్మెల్యేను పొగడ్తలతో ముంచెత్తారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులు కుర్ని కులస్తులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సీఎల్‌లు ఒహెచ్‌లను మంజూరు చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: డీఎస్సీ 2025ద్వారా రిక్రూట్ అయి నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారందరికీ తప్పకుండా సిఎల్‌లు, ఒహెచ్‌లను మంజూరు చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. అక్టోబర్ 3న ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఒక నెల పూర్తి అయినప్పటికీ సిఎల్‌లు, ఒహెచ్‌లకు అర్హత లేదని జిల్లాలోని చాలా మండలాలలో, ఉన్నత పాఠశాలల్లో ఇవ్వక పోవడాన్ని సరికాదని అన్నారు. నెలకు రావాల్సిన సిఎల్‌లు, ఒహెచ్‌లను లీప్ యాప్‌లో పొందుపరచకపోవడం అన్యాయమన్నారు.

పీసీసీ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

విశాలాంధ్ర-గుంతకల్లు: ఓట్ చోర్ గద్ద చోర్ అనే కార్యక్రమం విజయవాడలో ఆంధ్ర రత్న భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఓట్ చోర్ గద్ది చోర్ అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గుంతకల్ నియోజకవర్గం సమన్వయకర్త దౌల్దాపురం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలపై చర్చించడం జరిగిందనీ అన్నారు. పార్టీ బలోపేతం ఎలా చేయాలి అని చర్చించడం జరిగిందని అన్నారు. అలాగే ఓటు చోర్ గద్య చోర్ కార్యక్రమానికి సంబంధించిన ప్రజల సంతకాల చేసినటువంటి లిస్టు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు షర్మిల రెడ్డికి అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, నవంబరు 2025

పురం అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు, హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ చాంబర్ నందు 92.5 కోట్ల రూపాయలు విడుదల అయిన సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసి పల్ కమిషనర్ మల్లికార్జున మునిసిపల్ అధికారులతో, అమినిటి సెక్రటరీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 92.5 కోట్ల రూపాయలు విడుదల అయిన సందర్భంగా మునిసిపల్ పరిధిలో ఉన్న అన్నీ వార్డులలో క్రొత్త రోడ్లు, క్రొత్త కాలువలు, లైటింగ్ తదితర అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ అవసరమో, ఆ వార్డు కౌన్సిలర్లతో, వార్డు ఇంచార్జ్ లతో వెళ్లి వాటికి సంబంధించిన ఎస్టిమేట్ లను తయారుచేయవలసినదిగా వార్డుల ఆమెనిటి సెక్రటరీలకు సూచించారు. ఈ నెల రెండవ వారంలోనే 92.5 కోట్ల రూపాయలకు సంబంధించిన పనులకు హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ లెజెండ్ నందమూరి బాలకృష్ణ గారు భూమి పూజ చేయనున్నారు. అమినిటి సెక్రటరీలు ప్రతి వార్డులోకి వెళ్ళి, 92.50 కోట్ల రూపాయలతో వేసిన ప్రతిపాదనలు రోడ్లు, కాలువలు, లైటింగ్ తదితర పనులకు ప్రతిపాదనలు పరిశీలించి, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, హిందూపురంను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, ఎమ్.ఈ. దస్తగిరి, డీ.ఈ.ఈ. లు వాణి, లోకేష్, మదన్ కుమార్, ఏఈ. లు జనార్ధన్, సచివాలయం అమినిటి సెక్రటరీలు పాల్గొన్నారు.

సమన్వయంతో ప్రజలకు నాణ్యమైన సేవలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: పాలకులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. విద్య, వైద్యం, పశు వైద్యం, విద్యుత్తు, ఉపాధి హామి వివిధ శాఖల్లో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అధికారులు సభ దృష్టికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... వీధి కుక్కల దాడులు, వైద్య సేవల ఫిర్యాదుపై ఎమ్మెల్యే సింధూర రెడ్డి స్పందిస్తూ ప్రాథమిక వైద్యం, పశువైద్య అధికారులతో సమీక్షించారు. ర్యాబిస్ వ్యాక్సిన్ నిల్వలు, ప్రజల అప్రమత్తతపై వైద్యులతో ఆరాతీసారు. విధులపట్ల అధికారులు మరింత అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశానికి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పూల శ్రీనివాసులు, ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను, వైస్ ఛైర్మెన్ మళ్లారి లక్ష్మి దేవి, స్పెషల్ ఆఫీసర్ రామక్రిష్ణ, ఎంపిడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసుల రెడ్డి, ఎస్.ఐ. మల్లికార్జున రెడ్డి, అంగన్వాడీ సూపర్ వైజరు విజయ కుమారి, సిఎస్డీటీ విజయ నిర్మల, ఏఓ ఇలియాజ్ అహ్మద్, డాక్టరు భాను ప్రకాష్, పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, విద్యుత్ ఏఈ గౌరి శంకర్, ఈసి షెక్షావలి,సర్పంచులు, ఎంపిటిఓ సభ్యులు రేణుక బాయి, శంకర రెడ్డి, శ్రీనివాసులు, రమణ, గోవిందు, లక్ష్మి దేవి, తదితరులు హాజరైయ్యారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై బుధవారం ఏసీబీ సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రభుత్వ కార్యాలయ అధికారుల పట్ల అవినీతి అక్రమాల ఆరోపణలు ఉన్నాయన్నా ఈనేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఏసీబీ సీఐ జయమ్మ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీలు చేయడంతో అధికారులు అవినీతి బయటపడుతుందని పలువురు ఊహించుకున్నారు. ఏసీబీ అధికారులు కార్యాలయలోపలికి వెళ్లి ఇంటి స్థలాలు. సాగు భూములు క్రయవిక్రయాలకు వచ్చిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే అందుకు భిన్నంగా కార్యాలయానికి తలుపులు వేసి దాదాపు రెండు గంటల పాటు కంప్యూటర్లు, రికార్డులు, సబ్ రిజిస్టర్ ప్రసాద్ వాహనం, తదితరములను క్షుణంగా పరిశీలించారు. తనిఖీల్లో ఎలాంటి అవినీతి బయటపడలేదు. ఏసీబీ సీఐ జయమ్మ విలేకరులతో మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కార్యాలయం పట్ల ఎలాంటి ఫిర్యాదులు తమకు అందలేదని సాధారణ తనిఖీల్లో భాగంగా చిలమత్తూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీ చేయడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగానే చిలమత్తూర్లో కూడా తనిఖీలు చేశామని అయితే ఇంతవరకు ఎలాంటి అవినీతి బయటపడలేదని ఆమె పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పాయింట్, ఎఫ్పి షాపులు తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం:పట్టణంలోని ఎమ్మెల్సీ పాయింటును పట్టణంలోని ఎఫ్.పి షాపులను ఆకస్మికంగా ఆర్డిఓ మహేష్ తనిఖీ చేశారు. ఆర్డిఓతో పాటు తహసీల్దార్ సురేష్ బాబు, సి.ఎస్.డి.టి., గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజా పంపిణీ వ్యవస్థ సమర్థవంతమైన అమలును నిర్ధారించుటకు తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా ఆర్డివో స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ రికార్డులు, తూకం యంత్రాలు, అత్యవసర సరుకుల నాణ్యతను సమీక్షించారు. అదేవిధంగా లబ్దిదారుల ఆధార్ ధృవీకరణ రికార్డులు ,సంతక అంగీకార పత్రాలు కూడా పరిశీలించి, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించారు. ఆర్డిఓ డీలర్లు నిర్ణయించిన సమయాలలో దుకాణాలు నిర్వహించాలని, ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని, స్టాక్, ధర వివరాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అదనంగా, సేవల నాణ్యతను మెరుగుపరచడం, అక్రమాలు నివారించడం, లబ్ధిదారులకు సమయానుసారంగా సరుకులు అందేలా చూడడం గురించి తగిన సూచనలు అందజేశారు. ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం బాధ్యతా పద్ధతిని బలోపేతం చేయడం, అలాగే అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సరుకులు న్యాయంగా, పారదర్శకంగా, సమయానికి చేరేటట్లు చేయడం అని తెలిపారు.

గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న పులిగుండ్లపల్లి , ఒదుల పల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.నాగమధు సుధన్ వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా వరి రెండు ఎకరాలలో సాగు చేస్తున్న రైతు శ్రీ బత్తిని భాస్కర్ పొలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం వరి గింజ నిండే దశలో ఉండి అక్కడక్కడ కాండంతొలుచు పురుగు, కంకి నల్లి, అగ్గి తెగులు ఉండడం గమనించితిమి. దీని నివారణకై కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా./ లీ లేదా ప్రొఫినోఫాస్ 2ఎంఎల్ ,ట్రైసైక్లోజోల్ 75శాతం 1గ్రా./లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని సూచించారు. అలాగే ఒదులపల్లి గ్రామంలో సాగు చేస్తున్న వేరుశనగ (రబీ) మినుము (లేట్ ఖరీఫ్) పంటలను ఆయా రైతులు బాలు నాయక్, మోహన్, కృష్ణ, రైతు సేవా కేంద్ర సిబ్బందితో పరిశీలించారు.

వాలంటీర్ టీచర్స్‌కు ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్లకు ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఇంచార్జ్ ఎంపీడీవో అబ్దుల్ నబీ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్లు తమ పరిధిలోని అభ్యాసకులకు 2026 సం॥ మార్చి నాటికి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని తెలిపారు. తదుపరి ఏపీవో సుధాకర్ మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ల సహకారంతో ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏపీఓ సుధాకర్,టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, అక్షర ఆంధ్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర పంచాయితీ వీవర్స్ కాలనీ గ్రామంలో ఉంటున్న చిరంజీవి పద్మావతిల కూతురు మేఘన బసవనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతుంది. పాఠశాలకి వెళుతుండగా రోడ్డు క్రాస్ చేసే తరుణంలో ప్రమాదానికి గురైయింది. కుడికాలు తీవ్రంగా దెబ్బతింది. బుధవారం పీఎ.శ్రీనివాసులు, బాలాజీ, మంగేష్, రాము, ఆనంద్ చికిత్స పొందుతున్న హాస్పిటల్‌కి వెళ్లి సహాయాన్ని అందజేశారు.

పట్టణంలో నీటి సరఫరా బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములో ఈనెల 11వ, 12వ, 13వ తేదీలలో అనగా మూడు రోజులపాటు నీటి సరఫరా ఉండదు అని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి అవసరమగు త్రాగునీటిని పార్నపల్లి డ్యాం తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద ఉన్న ఫిల్టర్ రేషన్ ప్లాంటుకు పెద్ద మోటర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతున్నదని వారు తెలిపారు. తంబాపురం వాటర్ వర్క్స్ వద్ద ఉన్న మ్యానిఫర్డ్ చాలా సంవత్సరాలు కావడం వల్ల అది దెబ్బతిని చాలా నీరు వృధాగా పోవుచున్నదని తెలిపారు. దాని స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యానిఫర్డ్ తయారుచేసి బిగించడం కొరకు సుమారు మూడు రోజులు సమయం పడుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలు గమనించి మునిసిపల్ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలిపారు.

జాతీయ ఉపకార వేతన అర్హత పరీక్ష పుస్తకాలు విడుదల

విశాలాంధ్ర-పుట్టపర్తి : కలెక్టరేట్లో జన విజ్ఞాన వేదిక ఐక్య ఉపాధ్యాయ సంఘం (యుటిఎఫ్) జాతీయ ఉపకార వేతన అర్హత పరీక్షలకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని పుస్తక రూపంలో తీసుకువచ్చినందుకు కలెక్టర్ శ్యాంప్రసాద్ వారిని అభినందించారు. బుధవారం కలెక్టరేట్లో డిఇఓ కృష్ణప్ప, ఎస్ ఎస్ ఏ, అధికారి డాక్టర్ దేవరాజు తో పాటు ఆయా సంఘాల ప్రతినిధులతో కలిసి ఎన్ ఎం ఎం ఎస్ పుస్తకాలను విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలలో విజయం సాధిస్తే ప్రతి ఏట రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి పుస్తకాలను జెవివి, యుటిఎఫ్, ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్ర రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేష, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సారెడ్డి, లోకేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో పేదలకు ప్రభుత్వ వైద్యం దూరం

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రతి ఒక పేద కుటుంబాలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందాలనే మంచి ఆలోచనతో గత ప్రభుత్వాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి అభివృద్ధి చేస్తుంటే అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తుందని హిందూపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం మండల కన్వీనర్ సయ్యద్ నిసర్ ఆధ్వర్యంలో బిశాల మనేంపల్లి నాయన పల్లి పంచాయతీలలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపాలని కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సంతకాల సేకరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అంజన్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు బషీర్ లక్ష్మీనారాయణ రెడ్డి తిప్పన్న రామంజి శేషాద్రి రెడ్డి జగన్నాథ్ రెడ్డి బాబు కేశవ్ మూర్తి మనోహర్ రెడ్డి సుధాకర్ రెడ్డి వైఎస్ఆర్పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉలవలు రిజిస్టేషన్ చేసుకోండి

విశాలాంధ్ర - నంబులపూలకుంట : మండలానికి ఈ సంవత్సరం ప్రత్యామ్నాయ పంటల కార్యక్రమంలో భాగంగా 1000 క్వింటాళ్ల ఉలవలు మంజూరు అయ్యాయని, సాగు చేయదలచిన రైతులు రాబోయే రెండు రోజులలో సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో లోకేశ్వర్ రెడ్డి సూచించారు. మండలంలోని నంబులపూలకుంట, మరికొమ్మదిన్నె గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళింగర పంటను నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్న రైతు ఈశ్వర్ రెడ్డి పొలాన్ని సందర్శించి పంట పెరుగుదల, ఎరువుల యాజమాన్యంపై వివరణ ఇచ్చారు. ఉద్యానాధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కళింగర, కర్బూజ పంటలలో సరైన నీటి నిర్వహణ అత్యంత కీలకమని తెలిపారు. మొక్కలకు అవసరమైన మేరకు నీరు మరియు ఎరువులు అందించాలని సూచించారు. నాటిన ముందు పేడ ఎరువు తో పాటు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులను భూమిలో కలపాలని, ప్రారంభ 20,25 రోజుల్లో వేస్ట్ డీకంపోజర్, ఫాస్పరస్, పొటాష్ లాంటి సూక్ష్మపోషకాలను డ్రిప్ ద్వారా అందించడం ఉత్తమమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కేం బ్రిడ్జ్ సంస్థచే శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని విద్యాలయ పాఠశాలలో కేం బ్రిడ్జి సంస్థ ప్రతినిధులు అరుణ్ పద్మలచే పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని హెడ్మాస్టర్ కరణ్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కృష్ణమైన పాఠాలను సులభంగా బోధించే విధానాలు విద్యార్థులు సులభంగా నేర్చుకునే కొత్త పద్ధతులు గూర్చి ఈ శిక్షణలో వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల బోధనను వినూత్న పద్ధతిలో విద్యార్థులకు ఆసక్తికరంగా నేర్చుకునేలా శిక్షణ పొందుతారని తెలిపారు. తమ పాఠశాలలో ప్రతి విద్యార్థి అభివృద్ధికి కొత్త పద్ధతులను అనుసరిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల యొక్క బలహీనతను గుర్తించి సులభరీతిలో నేర్చుకునే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్, సీఏఓ. రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ - 1,వాలంటరీలు స్పెషల్ క్యాంపు నందు రెండవ రోజు కొండంపల్లి గ్రామం నందు గ్రామంలోని, ఎంపీపీ స్కూల్ దగ్గర నుండి మెయిన్ రోడ్డు బస్సు స్టాప్ దగ్గర వరకు రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించారు. ప్లాస్టిక్ నివారణ గురించి, తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, గ్రామ ప్రజలు కులాయప్ప, రామచంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పిఓడి శివన్న పాల్గొన్నారు.

సచివాలయం 3 పాత చామల పల్లికి మార్పు

విశాలాంధ్ర - చిలమత్తూరు: చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం 3ను సంజీవరాయనపల్లి నుండి పాతచామలపల్లి గ్రామంలోకి బుధవారం మార్చడం జరిగింది. ఆదేపల్లి, తండా, కొత్తచామలపల్లి, పాతచామలపల్లి గ్రామ ప్రజలు అధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సావిత్రమ్మ మాట్లాడుతూ 5గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు సచివలయంను పాతచామలపల్లి గ్రామానికి మార్చడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సిబ్బందికి తెలిపారు. ప్రజలందరూ కూడా అన్ని విధాలుగా సహకరించాలని కొరారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది చిలమత్తూరు జనసేన పార్టీ మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, టిడిపి నాయకులు సాగునీటి సంఘము అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, చంద్రమోహన్, శ్రీనివాసులు, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ రెడ్డి, కంసలహరి, నాగచారి, వెంకటస్వామి, భాస్కర్, కదిరప్ప, సిన, నారాయణస్వామి శేకరప్ప, బాలాజీ, శివలు పాల్గొన్నారు.

ప్రకటనలతో సరిపెడతారా.. లేక ప్రయోజనం చేకూర్చుతారా..?

విశాలాంధ్ర-నంబులపూలకుంట: 2025-26 సంవత్సరానికి నంబులపూ లకుంట మండలాన్ని అత్యంత కరువు మండలంగా ప్రకటించడం ఆనందదాయకమే అయినప్పటికీ, ప్రభుత్వం కేవలం ప్రకటనలతోనే సరిపెట్టకుండా రైతులకు వాస్తవ సహాయం అందించాలంటూ సీపీఐ జిల్లా నాయకులు సూర్యనారాయణ రెడ్డి ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నించారు. గతంలో ఎన్నిసార్లు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినా, రైతులకు అనుకూలంగా ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వరుసగా పంటలు చేతికి అందక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నా, ఇప్పటివరకు నష్ట పరిహారం లేదా ఇన్‌పుట్ సబ్సిడీ అందక పోవడం బాధాకరమని తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం నిజమైన బాధ్యత చూపాలంటే కనీసం ఈ సారి అయినా ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసి రైతులకు ఉపశమనం కల్పించాలి అని డిమాండ్ చేశారు.

7న జిల్లా స్థాయి కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రకృతి పర్యావరణం పరిరక్షణ పై జిల్లా స్థాయిలో ఈనెల 7న పుట్టపర్తి మండలంలోని అమగొండపాల్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. 7న ఉదయం 10 గంటల నుంచి నగరవనంలో జిల్లా సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని బుధవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈనెల 11వరకు వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రకృతి పరిరక్షణ, చెట్లు పెంచడం, సంరక్షణ, వాతావరణ మార్పుల వల్ల జరిగే అనర్థాలు తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా సామాజిక వన విభాగం డిఎఫ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో జిల్లాలోని కళాశాల విద్యార్థి విద్యార్థులకు వ్యాస, వకృత్వ, క్విజ్, చిత్రలేఖన, అడవుల సంరక్షణపై పోటీలు నిర్వహించాలని 7న వన సమారాధనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేస్తామన్నారు. ఆరోజు ఆటల పోటీలు కూడా నిర్వహించాలని అటవీ శాఖ వారికి సూచించామన్నారు. ఎన్నికైన ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శిరివరం విద్యార్థులు

విశాలాంధ్ర-లేపాక్షి: శిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి నెట్బాల్ "పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, వ్యాయమ ఉపాధ్యాయుడు. సంపత్ కుమార్ బుధవారం తెలిపారు. మంగళవారం అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి నెట్బాలాపోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో సానియా, మోహన్లు, అండర్-17 విభాగంలో పవిత్ర, అండర్-19 విభాగంలో ప్రణీత్కుమార్లు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వారు పేర్కొన్నారు. విజయవాడ, ఏలూరు జిల్లాల్లో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి నెట్బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - అగళి : మడకశిర పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆగళి మండలం హళ్ళికేర గొల్ల హట్టి గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప, చిత్తప్ప, ముకుందప్ప,ఆనంద్, ముద్దప్ప తోపాటు 20కుటుంబాలు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. వారికి పసుపు కండువా కప్పి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టీడీపీలోకి ఆహ్వానించి గ్రామంలో నాయకులు అందరూ కలిసి సమన్వయం చేసుకొని పార్టీ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పనిచేయాలని సూచించారు. కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, నాయకులు కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: నవంబర్ 4వ తేదీ న అనంతపురం న్యూ టౌన్ స్కూల్ లో జరిగిన ఎస్.జి.పి జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు అని హెడ్మాస్టర్ రామ క్రిష్టప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో మెరిసిన విద్యార్థులలో బాస్కెట్ బాల్ (అండర్ 17): యేసు రత్న వేదిక: ఏలూరు,నెట్ బాల్ (అండర్ 14): బాబ్జాన్ వేదిక: వెస్ట్ గోదావరి, నెట్ బాల్ (అండర్17): నాగేంద్ర వేదిక: విజయవాడ,నెట్ బాల్ (అండర్19): ఆశోక్ ం వేదిక: వెస్ట్ గోదావరి వేదికలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వి.నాగేంద్ర, విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు ఫర్హానా, శ్రీనివాసులు,లలితమ్మ, సునీతమ్మ, రామాంజినేయులు, పద్మావతి, రేష్మ, నాగరాజు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా జట్లకు ధర్మవరం బాల బాలికలు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర స్థాయిలో నవంబర్ 7వ తేదీ నుండి 10తేదీ వరకు విశాఖపట్నం నగరంలో జరిగే 11వ ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఇంటర్ జిల్లాపోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో ధర్మవరం పట్టణానికి బి.నీఖ్యశ్రీ, యం.యశస్విని, వైష్ణవి, అలేఖ్య, నలుగురు బాలికలు, బాలుర విభాగంలో సంజయ్ కుమార్ ఏకంగా ధర్మవరం పట్టణానికి చెందిన 05మంది మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎంపిక నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల, జయ చంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్వాడు హిదయ తుల్లా,తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులు బుధవారం రోజున బయలుదేరి విశాఖపట్నంకి వెళ్లారు.

స్వయం ఉపాధి శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి ఆర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపల ఉన్న మహిళలు పదవ తరగతి చదివి ఉండాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ధర్మవరం రోడ్‌లో ఉన్న తమ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతున్నారు. ఇందులో జ్యూట్ బ్యాగులు తయారీ, కూరగాయల బ్యాగులు తయారీ, టైలరింగ్ ,డ్రస్సుల డిజైనింగ్, బ్యూటీ పార్లర్, కొవ్వొత్తుల తయారీ,పచ్చళ్ళు, బేకరీ ఐటమ్స్ తయారీ పై, వీటితో పాటు మరికొన్ని దానిపై శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 14రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ,మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంకు బుక్కు, పదవ తరగతి మార్క్ కార్డు, వీటికి సంబంధించి జిరాక్సులు కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ శిక్షణ తర్వాత సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

దత్తతపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రమీల ఆదేశాల మేరకు, బత్తలపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ సరస్వతి పర్యవేక్షణలో బుధవారం ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామంలో దత్తత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ దేవమణి అధ్యక్షత వహించగా, కౌన్సిలర్ శివలత దత్తత ప్రక్రియపై గ్రామ ప్రజలకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె చట్టపరమైన దత్తత విధానం, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకునే ప్రక్రియ, సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీల పాత్ర గురించి వివరించారు. దత్తత ద్వారా అనాథ పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం లభిస్తుందని, సమాజం ఈ అంశంపై మరింత చైతన్యంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీతో ఎరువులు

విశాలాంధ్ర - అగళి : స్థానిక సింగల్ విండో కార్యాలయంలో మండలంలోని రైతులకు సబ్సిడీతో యూరియా, కాంప్లెక్స్, డీఎపి, పోటాష్, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, సిఇఓ భోజన్న తెలిపారు. రైతుల అవసరాల దృష్ట్యా సింగల్ విండోకార్యాలయానికి 100 బస్తాలు యూరియా,80 బస్తాలు డిఏపి,80 బస్తాలు కాంప్లెక్స్ ఎరువులు ప్రభుత్వం నుంచి సరఫరా అయినట్లు సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, డైరెక్టర్ శివప్ప, శివకుమార్ తెలిపారు, అవసరమున్నా రైతులు సబ్సిడీతో అందించే ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఆర్పిజిటీ రోడ్డులో ఉన్న అల్ హిలాల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ ఎన్ టి ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఈఎన్‌టి వైద్య నిపుణులు శంకర్ నాయక్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాధపడుతున్న పట్టణ, పరిసర గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సంకల్పించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. వైద్య శిబిరంలో ఈ ఎన్ టి సమస్యలతో బాధపడుతున్న అందరిని నూతన సాంకేతికతో కూడిన వైద్య పరికరాలతో చెవి, ముక్కు, గొంతు ఎండోస్కోపీ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ రూరల్ పరిధిలోని చెవి,ముక్కు, గొంతు, సమస్యలతో బాధపడుతున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉలవలు రిజిస్ట్రేషన్ చేసుకోండి

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండలం పరిధిలో ఉన్న రైతులకు మండల వ్యవసాయ అధికారి పి.నాగ మధు సూదన్ మాట్లాడుతూ తలుపుల మండలానికి 720క్వింటాళ్ల ఉలవలు మంజూరు అయ్యాయని సాగు చేయదలచిన రైతులు వారి సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల రైతులకు తెలియజేస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 06, నవంబరు 2025

ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - హిందూపురం : పీపీపీ విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వమే మెడికల్ కళాశాలలో నిర్వహించాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను తక్షణమే ఉపసంహరించుకోవాలని పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు ఏఐఎస్బి ఆధ్వర్యంలో బుధవారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు నిర్మించడం జరిగిందని, అయితే కొన్ని కళాశాలలు నిర్మాణాలు పూర్తై, మరికొన్ని దాదాపు పూర్తి అయ్యాయని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ కూడా పిపిపి విధానం ద్వారా నిర్వహిస్తున్నా మని, చెప్పడం దుర్మార్గమైన చర్యగా భావి స్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు పవన్, గోపి, భరత్ రెడ్డి, వినోద్, భాను ప్రసాద్ రెడ్డి, భార్గవ్, ఉమేష్, ప్రేమ్ కుమార్, మనోజ్, గిరీష్, మదన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని పలు గ్రామాల దేవాలయాల్లో బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఘనంగా దీపోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శంకరేశ్వర స్వామి, మధూడి వీరభద్రేశ్వరా స్వామి, రామాపురం ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలుజరుపుకున్నారు. ఆయా దేవాలయాల్లో స్వాములకు వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా మహిళాలు దీపోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

లేపాక్షి ఆలయంలో కార్తిక ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-లేపాక్షి: కార్తీక పౌర్ణమి పురష్కరించుకుని బుధవారం లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా దుర్గాదేవి. పాపనాశేశ్వర స్వామి వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహ మూర్తితో పాటు అర్చకులు, సిబ్బంది జ్వాలాతోరణ పూజ విశేషంగా జరిగాయి. అదేవిధంగా మండల వ్యాప్తంగా వున్న శివాలయాలు శివభక్తులతో కిటకిటాడాయి. అభిషేకార్చనలు, తీర్థప్రసాద వినియోగాలు, మహామంగళారతి, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించడం జరుగుతుందని. టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విచ్చేస్తున్నందున. కావున ప్రజలు పాల్గొని కంటి వైద్యాన్ని పొందాలని కోరారు.

స్మశాన దారి పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడి

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండలంలోని కొర్లకుంట ఎస్సీ కాలనీవాసుల స్మశాన వాటిక సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని స్మశాన వాటికల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడికి పూనుకుంటామని కెవిపిఎస్ నాయకులు రమణ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం కొర్లకుంట గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశానానికి దారి చూపించాలని ఐదు రోజులుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు రమణ మాట్లాడుతూ.. కొర్లకుంట గ్రామ ఎస్సీ కాలనీ వాసుల పార్థివదేహాన్ని పూడ్చకముందు లేనిపోని హామీలు ఇచ్చి, ఆ తర్వాత తప్పించుకోవడం తగదు అని అన్నారు. ఎస్సీ కాలనీ వాసుల సమస్యలను విస్మరించడం చిలమత్తూరు తహశీల్దార్ కే చెందుతుందని విమర్శించారు. అలాగే జీవో 1235 ప్రకారం ప్రతి గ్రామంలో స్మశానానికి దారి కల్పించడం, స్మశానం లేని గ్రామాలకు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి కాంపౌండ్, కరెంట్, నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జివోలో ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్యోతి, గోపాలకృష్ణ, నరేంద్ర, నరేష్, రామాంజి, మూర్తి, గోపాల్, వేణు, ఆదిలక్ష్మమ్మ, గంగమ్మ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలోని చినగానిపల్లి, జేకేపల్లి, అమడగూరు గ్రామాలలోని శివాలయాలలో బుధవారం కార్తీక పౌర్ణమిని భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమశివుని దర్శించుకునేందుకు ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం గణపతి హెూమం వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తి శ్రద్దలతో ఆవు నెయ్యితో కార్తీక దీపాలను వెలిగించి భక్తుల మొక్కులను తీర్చుకున్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-గుంతకల్లు: వైద్య కళాశాల ప్రైవేటు కన్నా వ్యతిరేకంగా బుధవారం నాలుగో వార్డ్ ఇంచార్జ్ జింకల రామాంజనేయులు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి అన్న సూచనలు మేరకు 4వార్డ్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజలతో ఇంటింటి సంతకాల సేకరణ చేయించడం జరిగిందినీ అన్నారు. 4వ వార్డు కాన్సిలర్ జింకల సుజాతా పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ తో పాటు వార్డు నాయకులు 4వార్డు ఎస్సీ సెల్ నాయకుడు రామాంజినేయులు చిన్న రాయుడు, పరశురాము, నవీన్, జింకల గోవిందు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధిపై శిక్షణ

విశాలాంధ్ర-గుత్తి: స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో గుత్తి మునిసిపల్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ ఆంధ్ర బృందం వారి ద్వారా కెపాసిటీ బిల్డింగ్పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు తమ విధులు నిర్వహిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పై అధికారుల సూచనలు, పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాలు, అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సేవాభావంతో పనిచేసి మునిసిపాలిటి కి మంచి పేరు తీసుకువచ్చి పట్టణ పరిశుభ్రతలో మునిసిపల్ కార్మికుల ప్రాధాన్యత వంటి వాటిపై శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా శానిటేషన్ సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గొడ్డెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని తనకంటివారి పల్లి లో గొడ్డెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్థులు ఎంతో భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలతో గొడ్డెమ్మ దేవతకు ప్రతి ఇంటి నుండి బిందె నీళ్లు తీసుకెళ్లి పూజలు చేశారు.గ్రామంలో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.గొడ్డెమ్మ దేవతకు జంతు బలిధానం చేసి శాంతి పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హెూతురు పరమేష్ తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఐదు రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీప్ జాత కార్యక్రమం బుధవారం ఉరవకొండకు చేరుకున్నది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో అనేక సమస్యల నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ప్రధానంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు, కాలేజ్కి అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం సరిగా లేక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇలాంటి అనేక సమస్యల ను నడుమ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీటిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఈ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అవిశ్రాంతంగా పోరాడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకై, అలాగే క్రీడారంగ అభివృద్ధి కోసం జూనియర్ కళాశాలలో పీడీ, పీఈటి పోస్టుల తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ఈ విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తరిమలగిరి జిల్లా సహాయ కార్యదర్శులు హరూన్ రషీద్ , భీమేష్, శివ, వంశి, జిల్లా నాయకులు విజయ్,జయవర్ధన్, ఓము, ఉరవకొండ మండల అధ్యక్షుడు రాజేష్ మండల నాయకులు సిద్ధార్థ, తిరుమలేష తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరం కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 9వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, వాటికి సంబంధించిన కరపత్రాలను రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, క్లబ్బు సభ్యులతో కలిసి పట్టణంలోని సాంస్కృతిక మండలిలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ కంటి శిబిరాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణ గ్రామీణ ప్రజలలో స్థిరస్థాయిగా మంచి గుర్తింపు పొందింది అని తెలిపారు. ఈ శిబిరం రోటరీ క్లబ్తో పాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లన్న, గోరకాతి పెద్దారెడ్డి, వారి కుమారుడు కోడళ్ళు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు పరీక్షలు చేయించుకుని రావలెనని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పట్టణాలలో పల్లెలలో శిబిర విజయవంతముకు కృషి చేయాలని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డు రెండు జిరాక్స్ కాపీలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.హరినాథ్, వి.శివయ్య ఎం. చంద్రశేఖర్ పెద్దారెడ్డి వై సుదర్శన గుద్ధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ప్రతిరోజు వివిధ గ్రామాల నుంచి ఉరవకొండ పట్టణానికి వస్తున్నారని అయితే కాలేజీ సమయానికి బస్సులు రాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకి గురవుతున్నారని తరగతులకు ఆలస్యంగా వస్తున్నారని కాలేజీ సమయానికి అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్కు ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం విద్యార్థి సంఘం నాయకులు డిపో మేనేజర్ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పాల్తూరు, వస్నూరు, గోవిందవాడ, హావలిగి గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్, ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ, కార్యకర్తలు సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

చెకిముకి పోటీల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చికప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో తాలూకా స్థాయి "చె కి ము కి" సైన్స్ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణదుర్గం, బొమ్మనహాల్, బుక్కరాయసముద్రం మండలాలకు చెందిన 25 పాఠశాలల విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు, క్విజ్లు, మోడల్ ఎగ్జిబిషన్లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల ఫలితాల్లో కళ్యాణదుర్గం మండలంలోని జ్ఞానభారతి ఉన్నత పాఠశాల, గోల్డెన్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, ఎస్ఎల్వి విద్యాలయం విద్యార్థులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 23న జరగనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో పాల్గొననున్న ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కళ్యాణదుర్గం గోల్డెన్ బెల్స్ హైస్కూల్లో విజేతలకు ప్రిన్సిపల్ ఫాదర్ జీన్స్ చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జాన్ పీటర్, ఉపాధ్యాయులు రూపేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మన డబ్బులు.. మన లెక్కలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల సమాఖ్యలో ఈ-నారీలకు వివోఏలకు, సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కార్యదర్శి ఏపీఎం ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు, మహిళా సంఘాలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు నిరంతరం సభ్యుల పర్యవేక్షణలోనే జరగాలని ప్రతినెల జరిగిన లావాదేవీలను సంఘ సభ్యులు నేరుగా తెలుసుకునేలా యాప్ రూపొందించారని హాజరైన వారికి తెలిపారు. తదనంతరం మన డబ్బులు మన లెక్కలు యాప్ గురించి వివరించారు. ఈ రోజు జరిగిన శిక్షణ కార్యక్రమంలో 15గ్రామీక సంఘాల వివోఏలు సీసీలు గోవింద్, హెన్నూర్ స్వామి ఎర్రిస్వామి చంద్రశేఖర్ తిప్పేస్వామి, తిమ్మారెడ్డితో పాటు ఏపిఎం ఆంజనేయులు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వనజమ్మ నూర్జహా, అకౌంటెంట్ ఎర్రమ్మ పాల్గొన్నారు.

దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం

విశాలాంధ్ర-అనంతపురం: కార్తీక మాసం పవిత్ర దినంగా భావించే కార్తీక పౌర్ణమి రోజున స్థానిక వేమన భవన్ ఎదురుగా ఉన్న షిరిడి సాయిబాబా మందిర్లో షిరిడి సాయిబాబా ట్రస్ట్ అధ్యక్షులు వైకుంతం జయచంద్ర చౌదరి ఆదేశాల మేరకు బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి టి.రవీంద్ర ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం దాదాపు 40 కి పైగా దంపతులచే సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శాస్త్రంగా నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి నాగానంద, కమిటీ ఈసీ మెంబర్లు కె.శ్రీరాములు, భార్గవ సాయి కృష్ణ, వంద కు పైగా భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - నార్పల: మండల కేంద్రంలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి తరంగాలు అలుముకున్నాయి. కార్తీక మాసం రెండవ వారం కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు.ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు,అలంకారాలు, దీపారాధనలు నిర్వహించారు. రంగురంగుల పూలతో స్వామివారిని విద్యుత్ దీపాలంకారనలతో అలంకరించిన తీరు భక్తులను ఆకట్టుకుంది. పల్లకి సేవ,హారతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. స్థానికులు, పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

భక్తాదులతో కిటికీటలాడిన దేవస్థానం

విశాలాంధ్ర-గుంతకల్లు: మండలంలోని కసాపురం గ్రామం లోశ్రీ లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవస్థానంలో బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తుల తో కీటకీటలాడింది. ఆలయ ధర్మకర్త ధర్మ తేజ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి భక్తాదులు దీపాలతో దేవస్థానాన్ని సుందరంగా తీర్చిదిద్దారునీ అన్నారు. దేవస్థానం లో సామూహిక రమాసహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం ప్రారంభించారు. కార్తీకమాసం సందర్భంగా అన్నదానా ఆశ్రమంలో వందలాదిమంది భక్తాదులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారునీ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నం లేనిదే ఏ జీవి జీవించలేదునీ అన్నారు. ఆ అన్నపూర్ణేశ్వరి అనుగ్రహం తప్పకుండా ఉండాలినీ అన్నారు. ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ, ఆలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు.

ఆయాకు ఆర్థిక సహాయం : ఏపిటిఎఫ్

విశాలాంధ్ర-కుందుర్పి: కుందుర్పి పాఠశాలలో పనిచేస్తున్న ఆయా రత్నమ్మకు ఏపీటీఎఫ్ శాఖ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. కుందుర్పి శాఖ ఆధ్వర్యంలో రూ. 5500 రత్నమ్మకు అందజేసి వారు మాట్లాడుతూ కుటుంబ పోషణ భారమై అనారోగ్యంతో భర్త అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న ఏపీటీఎఫ్ శాఖ భర్త ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆమెకు ఆత్మవిశ్వాసం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిసి తిమ్మప్ప, బొమ్మయ్య, రామప్ప, బిఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు తీర్చడానికి పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ఉరవకొండ: రైతు సమస్యలను తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం నింబగల్లు గ్రామాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంక్షేమ పథకాలతో పాటు వేరుశనగ, ఆముదం, కంది, మొక్కజొన్న, మిరప, పప్పు శనగలాంటి పైర్లలో వచ్చే చీడపీడల గురించి వాటి యొక్క నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనలుగురు సేవా సమితి భరోసా

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక పట్టణంలోని ధర్మవరం గేట్లో నివాసం ఉంటున్న కందూరి అవినాష్ (బుజ్జి) తల్లి అనారోగ్యంతో హైదరా బాదులో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి చికిత్స నిమిత్తం వారి ఖర్చులకు ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ నలుగురు సేవా సమితి తరపున ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ ఆ నలుగురు సేవా సమితి ఎప్పుడు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని అన్నారు.మనం కూడా మన చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనలకు సాటి మానవత్వంతో మన వంతు సహాయంగా నిలిస్తే కుటుంబానికి ఎంతో ధైర్యంగా ఉంటుందని అవకాశం ఉన్నంత వారు ఇంక ఎవరైనా ముందుకొచ్చి అవినాష్ కుటుంబానికి సహాయం అందించగలరని ఆ కుటుంబానికి మనమందరం అండగా ఉందాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొండ్ల కేశవ సభ్యులు లింగేశ్వర్, సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టిపెట్టండి : ఎంపీపీ లక్ష్మీదేవి

విశాలాంధ్ర-శెట్టూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తీర్చి ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వసభ సమావేశానికి ప్రతి మండల అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఎంపీపీ సూచించారు సమస్యల పరిష్కారానికి మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేస్తారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి జడ్పీటీసీ మంజునాథ్, ఎంపీడీఓ జిలన్ భాష అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండల సమస్యల పైన అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీపీ లక్ష్మీదేవి సూచించారు. ముందుగా మండల అధికారులు అభివృద్ధి సంక్షేమ పథకాలపై నివేదికను చదివి వినిపించారు. మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని లేదంటే చర్యలుచేపడతామని ఎంపీపీ లక్ష్మీదేవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రఘు రామారావు వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప మండల స్థాయి అధికారులు సురేంద్ర ప్రసాద్, ఎంఈఓ శ్రీధర్ , హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ నీరజ, వ్యవసాయ అధికారి వాసుకి రాణి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలతో మెరుగైన సేవలు



విశాలాంధ్ర-బొమ్మనహాళ్: కూటమి ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తుందని సొసైటీ అధ్యక్షుడు ఎర్రి స్వామి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, అన్నారు. బుధవారం మండలంలోని శ్రీధర్గట్ట సొసైటీలో బ్యాంక్ అధికారులు రైతులతో ఆర్థిక అవగాహనసమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ మేనేజర్ సుందర్ రాజు మాట్లాడుతూ రైతులకు విరీ విరీగా రుణాలు అందిస్తామన్నారు. రైతులకు పంట రుణాలతో పాటు, గేదెలకు సొసైటీలు రుణాలు ఇస్తామన్నారు. సొసైటీలో రైతుల శ్రేయస్సు కోసం చేపట్టే పనులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంజీవరెడ్డి, సొసైటీ సీఈఓ నాగరాజు, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, సాగర్ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కరాటే శిక్షణ ప్రారంభించడం గర్వించదగ్గ విషయం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు రాణీ లక్ష్మీబాయి కోసం స్వీయ రక్షణ కరాటే శిక్షణా తరగతులు ప్రారంభం శుభదాయకమని గర్వించదగ్గ విషయమని ఇది బాలికలకు ఆత్మరక్షణగా ఉపయోగపడుతుందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని నెహ్రూ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రమంతా పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని తమకు తామే రక్షించుకునే విధంగా కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అందుకే ఈ కరాటే క్రీడను ప్రభుత్వం గుర్తించి పాఠశాలల్లో ప్రవేశపెట్టడం బాలికలకు వరంగా మారిందని తెలిపారు. ఈ కరాటే వంటి క్రీడను కచ్చితంగా ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కరాటే వల్ల తమకు తాము రక్షించుకుంటూ శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కలిగి ఉంటారని తెలిపారు. ఈ శిక్షణ నవంబర్ ఒకటవ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు పట్టణంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం మండల కన్వీనర్ గా 16 పాఠశాలలకు ఇన్చార్జిగా మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్లు ఎస్. ఇనాయత్ భాషా కు జి. నవ్యశ్రీ కి ప్రభుత్వం తరపున బాధ్యతలను అప్పగించడం జరిగిందని తెలిపారు. కరాటే మాస్టర్లు ప్రభుత్వానికి, ఎంఈఓలకు కృతజ్ఞతలను తెలిపారు.

భూమికి చేరుకునే దారిని పరిష్కరించిన ఆర్డీవో

విశాలాంధ్ర-ధర్మవరం: 30 సంవత్సరాలుగా వాడుకలో ఉన్న వాటిని దారి గుండా వెళ్ళుటకు కొందరు అడ్డంకి కలిగించి మూసి వేయడంతో, ఈ ఫిర్యాదును సీరియస్గా తీసుకొని పరిష్కరించడం జరిగిందని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ముదిగుబ్బ మండలం మంగళమడక గ్రామానికి చెందిన సాకే గంగన్న అనువారికి 1.93 ఎకరాల భూమి కలదు అని, సదరు భూమికి చేరుకునే దారి సుమారు 30 సంవత్సరాలుగా వాడుకలో ఉన్నదని, అయితే గత కొంత కాలంగా సదరు దారి గుండా వెళ్ళుటకు కొందరు అడ్డంకి కలిగించి, రాళ్లు,మట్టి వేసి దారి మూసివేశారని అర్జీదారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదును ఆధారంగా చేసుకొని ఆర్డీవో తో పాటు ధర్మవరం తహశీల్దారు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రెవిన్యూ రికార్డులు, వాటికి సంబంధించిన ప్రతి రికార్డులను పరిశీలించగా, సర్వే నెం.349 గుండా దారి ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. భూమిలో గల దారిని అడ్డుకోవద్దని, అలాగే మట్టి, రాళ్లతో వేసిన అడ్డంకులను తొలగించి దారి సమస్యను అత్యవసర విచారణ ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. తద్వారా దాదాపు 15 మంది రైతులకు మేలు జరిగినదని తెలిపారు. చాలా కాలంగా ఉన్న తమ సమస్యను పరిష్కరించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆర్డీవో మహేష్కు, తాసిల్దార్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలయంలో లక్షదీపాలు జ్వాలతోరణం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నందు అంగరంగ వైభవంగా కార్తీక పున్నమి వేడుకలు గ్రామ పెద్దలు, భక్తాదులు ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. కార్తీక పున్నమి పురస్కరించుకొని ఉదయం నుండి మహిళలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి ఆలయ ప్రాంగణమంతయు దీపారాధనలతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. ఓం నమశ్శివాయ, హర హర మహాదేవ అంటూ శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి దర్శించుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడేరు సిఐ రాజు ప్రతిష్ట బందోబస్తు వారి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు. దేవాలయమునకు వచ్చిన భక్తులకు ఓరుగంటి వారి ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు.

ప్రారంభమైన గజగౌరీ దేవి ఉత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలో వివిధ గ్రామాల్లో గజగౌరీ దేవి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్తీక మాసం సందర్భంగా గజగౌరీ దేవి ఉత్సవాలను మూడు రోజుల పాటు జరుపుకుంటారు. గజగౌరీ దేవి విగ్రహాలను ఆలయాల్లో ప్రతిష్ఠించారు. ఉంతకల్లు,ఉద్దేహాళ్,బొమ్మనహాళ్,కృష్ణాపురం,శ్రీధరఘట్ట, నేమకల్లు,దేవగిరి తదితరగ్రామాల్లో గజగౌరీదేవి విగ్రహాలనుశివాలయాల్లో ప్రతిష్ఠించారు.

లక్ష దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ: కార్తీక మాసం పౌర్ణమి బుధవారం ప్రసిద్ధ శైవక్షేత్రం ఉరవకొండ గవిమఠం శోభాయమానంగా మారింది. చంద్రమౌళీశ్వరస్వామి సన్నిధిలో నిర్వహించిన లక్ష దీపోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో గవిమఠం ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీమట్టం పీఠాధిపతి ఆలయ సహాయ కమిషనర్ రాణి, సిఐ మహానంది, అర్చకులు, సిబ్బంది గోపి, నారాయణస్వామి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కార్తీకదీపం చూసేందుకు తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర-యాడికి: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు శివాలయాల్లో బుధవారం భక్తులు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా ధ్వజస్తంభాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు హరికృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్దలతో జ్యోతిని వెలిగించారు. కార్తిక దీపోత్సవం కొట్టాలపల్లి గ్రామానికి చెందిన శేఖర్ ఎటువంటి ఆధారం లేకుండా 65 అడుగుల ఎత్తులో ఉన్న ధ్వజ స్తంభం పైకి ఎక్కి కార్తిక దీపాన్ని వెలిగించారు. కార్తీక్ దీపాన్ని చూసేందుకు మండలంలోని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.